
నేల కన్ను
సత్య శ్రీనివాస్
వికాస ధాత్రి

సత్య శ్రీనివాస్

# నేల కన్ను

వికాస ధాత్రి



Get Telugu Books Free  from
www.vikasadhatri.org

Nela Kannu
An anthology of poems
by G.Satya Srinivas

Copy Right: G.Satya Srinivas
First Edition: August 2010

Price: Rs. 50

Design & layout :
UK Gali

Published by:
Vikasa Dhatri
1-122, Shivalayam Street
Jampani Post, Vemuru Mandal
Guntur Dt, Andhra Pradesh
PIN: 522 261

Ph: 9440994244
Email: uday@vikasadhatri.org
www.vikasadhatri.org



చాలా కాలం
మా కుటుంబానికి, స్నేహాలకి గూడైన...
20,జర్నలిస్టుకాలని,
రోడ్ నెంబరు 3, బంజారాహిల్స్
హైదరాబాద్,
ఇంటికి
అంకితం.



## ఊరడవోళ్ళం

అభయారణ్యాలు
జాతీయ పార్కులు
ఊరుకి
అడవికి
మధ్య సరిహద్దు గోడలు

అడవి చెట్లు
ఇంటికి దూలమైన
నాగలి గింజ

అడవి నేల
మా ఇంట్లో
పుట్టమన్ను పొయ్యి

అడవి జంతువులు
కాడెద్దులు
బండి చక్రపు చూపులు

అడవి గాలి
మా చేనమ్మటే తిరిగే
నిశాచరి
అడవి పంది కూన

అడవి నీరు
మా యేటి గట్టు



నేల నక్షత్రాలు
ప్రిదాహారాల పక్షి గూళ్ళు

రేల రేల ....
మోదుగ
పాల పూల
అద్దాల పూరడాని భాష

గోడకి
ఆవని ఈవని గాళ్ళం
పూరడావోళ్ళం

(అభయారణ్యా, జాతీయ పార్కుల బాధితులకు)

తలకోన, తురకపల్లి, నెరబైలు
శ్రీకాకుళం 6.3.2000



నేల కన్ను

# దవఖానా

ఈ రోజు ...
ఆసుపత్రులన్నీ
గాలిని శుభ్రపర్చే
గచ్చు వాకిళ్లలా
విస్తరించాయి

ఎటొచ్చీ
శ్వాసకి
గాలాడదు

ఆసుపత్రి గది
కణం దూరలేని
దారయ్యింది

నా
పేరు
వల్లకాటి వాకిటయ్యింది

9 ఫ్రిబవరి 2000



# రోగం

వైద్యం
వైద్య రోగ లక్షణం
జమాఖర్చు
చావు
బతుకు

యు ఆర్ ఇన్ క్యూ
ప్లీజ్ వెయిట్
రూపాయి నుంచి
నాల్గు రూపాయలు
నెక్ ు
శబ్దం

గాలికి
శబ్దం రోగమయితే
చావుకి
బతుకు లేదు

9 ఫిబ్రవరి 2000



## నేలాకాశం

చెరకు పంట తర్వాత
చేలో మంట
నేలాకాశ ప్రవాహం

శ్రీకాకుళం 3 ఏప్రిల్ 2000



## పశువుల కాపర్లు

వాళ్ళ
భుజాల మీద కర్ర
రూపం మార్చే
సరిహద్దు
వాళ్ల
చేతులు
లోయ వంకలు

వాళ్లు
మాటల్లోని
కబుర్ల గాయలు

వాళ్లు
రుతువుల మగ్గంపై
పచ్చికల్లే
నేల నేతలు

2 ఏప్రిల్ 2000 చల్లపల్లి

శిశిర్ పుట్టిన రోజు



# అడవి

ఆకుల గూడుల
నేనంతా
గూటిలేని పక్షి

జలపాత స్నానం
ఆప్యాంతం
పాట పుట్టుకకొక పరిచయం

తలకోన 15 మార్చి 2000



## తెర

ఎండాకాలంలో
నది
ఇసుక తిన్నెలు ఏర్పరిచే
మృగతృష్ణ

రేవు
పడవ లోని
తోటి నీటి ప్రయాణికులు

ఆవలి చేరడం
నీటిలో
జాడ లేని అడుగుల సవ్వడి

ఎండా కాలం
నది గర్భ నేల

సూర్య చంద్రులు

తేమ నేల
సీతాకోక చిలుకలు

శ్రీకాకుళం 15 ఏప్రిల్ 2000



# యత్నం

చరిత్ర

నల్లైన

తెల్లటి మబ్బు

18 ఏప్రిల్ 2000



నేల కన్ను

## కవిత్వం

కాగితపు రంగు మార్చే
ప్రయత్నం

పాట
రంగుల్ని
పుట్టించే
శబ్దం

18 ఏప్రిల్ 2000



# మట్టి స్నానం

పొలం దున్నిన గుర్తులు
పారాడివెళ్ళిన వర్ష శరీరం

కరువు
నల్ల వర్షం

మబ్బు లేని ఆకాశం
మనుషుల్ని
కూలికి పిలిచే
పట్నం దారి

నల్లనైన ఆకాశం
నల్ల రేగళ్ళు అమ్ముకున్న
పత్తి తెలుపు

కరువు
మట్టి స్నానం

(బురాన్ దొడ్డి, గుడి పాటలు)





# కరువు

బీడు కళ్ల
కాళ్ల
ఎర్రకోట
గుర్రం

18 జులై 2000

నేల కన్ను

# నీటి మొహం

చెరువులో
ఎవరో రాయి వేస్తే
ఏర్పడ్డ
వలయాల్లా గుంటాయి
మొహాలు
నవ్వుతూ ...
నవ్విస్తూ ...
ఏడుస్తూ ...
ఏడ్పిస్తూ ...
తడి ఎండుతున్న నీటిలా .. .
చెరువ్వులో
ఎవరన్నా ఆకులా రాలితే
బాగుండు
నీటి మొహంలాగుంటుంది
బతుకు

29 అక్టోబర్ 2000 హైదరాబాద్



## గుడ్డి సూరీడు

నక్షత్రం
అర్ధ రాత్రి
ఒంటరిగా రోడ్డు దాటే కప్ప

నగరాకాశం
శబ్దం లేని కప్ప గొంతు

ఇళ్లు
మిణుగురు వెలుగుని
దొంగిలించిన
గుడ్డి సూర్యుళ్లు

30 అక్టోబర్ 2000



# నేల కన్ను

బావి నీళ్ల
లోతుల్లో
ఖాళీ గూళ్లు

కిచ కిచ ...
మాటతెగరేస్తున్న
నీళ్లాకాశం

బావి
నేల కన్ను

పక్షి
గూళ్ల పూల చెట్టు

ఇంట్లో కొచ్చిన
గూడుతో
రెక్కల శిబిరం
టపటపలాడుతుంది

గోధుమ గూడ



# యాత్ర

గీత చివర్న
నత్తల నడక నేల

గీత
నత్త అల్లతేని
ముట్టె మాను

చివర్న
నత్త తేని
గవ్వల యేరు

మళ్లింటు మొదలయితే
గీత
గవ్వ అయ్యే
నత్త

18 ఫిబ్రవరి 2001 (మెయుగోడు)



# క్చ ... ...

నిద్ర రాని
కళ్ల వేళ్లు
ఛాతీ వెంట్రుకల మీద నడుస్తాయి
రోడ్డు మీది వంతెనల్లా ...

చెవిటి కళ్లలో
వర్షం రంగుల్లా
రాత్రిచినుకులు
గుడ్డి నక్షత్రాకాశం

నిద్రించని దేహం
తలుపు తెరిస్తే!
గది ఎదుట
వర్షంలో తడుస్తున్న ఆవుల మంద

తలుపు మూసి
పడుకుంటాను
ఉదయం
కనిపించని ఆవుల్లా
రోడ్ల మీద
వాహనుషులు

రోడ్లు విస్తరించాయి
జ్ఞాపకాలు



గూళ్లు
ఇళ్లు పోయిన
బాదం చెట్లు
పండుటాకుల్లా
వీధిన కొట్టుకు పోతున్నాయి

రోడ్లకు
నిలకడ లేదు
మలుపు తిరిగి
ఇళ్ల నుండి వెళుతున్నాయి
పక్షి గూళ్లని
కరెంటు తీగలకు ఆరేసినట్టు

క్చ్ … ..
అక్కడెవరికో
కాలి బాటడుగుల చప్పుడు

ఇక్కడి
రోడ్ల గచ్చుని
శుభ్రపరుస్తూ
నల్లబడుతున్నాయి

24 జూన్ 2001 (పంజాగుట్ట చౌరస్తా)



## చాకలి కల

నది
నదిని ఆరేసిన
రంగు బట్టల రేవు

అయ్యాఅమ్మల మధ్య
పిల్లల్లా
తెరచాప పడవ

బట్టలారినంత సేపు
పట్టలేదు
నది ఎండిపోవడానికి

నది మరకలు
కనిపించని
బోడెద్దుల చాకిరి

రేవు ఇప్పుడు
రంగు లేని
చాకలి కల

బట్టలు
పద్దు లేని
రంగు కాయితాలు

(తుంగభద్ర, కర్నూలు, గోదావరి-రాజమండ్రి)
సెప్టెంబర్, 2001



# నలుసు

కంట్లో నలకని
నాలుకతో
చనుపాలతో
శుభ్రపర్చావు

నా
కడుపులో
నక్షత్రం చిట్లింది

సెప్టెంబర్ 2001



# చెట్ల చీకటి

ఎండు టేకాకుపై
పచ్చుటాకు నీడ
చెట్ల చీకటి

సూర్యుడు
కొండమ్మటే వంకలు తిరిగే
కాలిబాట

కొండలు
వెదురాకు అంచున
నీటి చుక్కలు

అడవులు
నీటి చుక్కల్లో
ఎగిరే కొంగల తోపు

కొండ దిగువున
చెట్లపై
నక్షత్రాల ఇళ్లు

సమాధి రోడ్ల కోసం
కొండ రాళ్ల గాలిని
పెకలిస్తాం

(బొంతు 27 నవంబర్ 2001)



# సంచారి

సూదిరాయి కొండంచున
కుంట
నీళ్లడవి నీడ

ఆమె
ఇంట్లోనే వుంది
నేను
ఇంకా
సంచారిగా . ..

(కిట్టు పాడు 27 నవంబర్ 2001



# గోధూళి

దూరంగా
సాయంత్రపు
చీకట్లో
మిణుగు
దీపం
వెలిగించింది

సౌమ్యుతో
ఇంటి దారి పట్టాను

కిట్లు పాడు, పాత పట్నం దారిలో 28 నవంబర్ 2001



# సింధుగాడి సంత

సంతకెళ్లిన
సింధుగాడు
వూరికి తిరిగి రాలేదు
టోకుడు కల్లు
మైకంలో
ఏ తమాములో పడుకున్నాడో?

వారం వారం
సంత
సింధుగాడు
తమాము చీకట్లో
చంద్రుడై గడుపుతాడు

సింధువు
అడకోదివి
వూర్లోకి వచ్చే
సమయం
దొరెవ్వరికి
తెలియదు
సింధుగాడి
సంత కబురు తప్ప

కొక్కోసారి
కల్లు మైకంలో
సింధుగాడు
వేటకెళతాడు



ఇద్దరి వేటగాళ్ల
మధ్య
జీవాయి
దాగుడు మూతలాడుతాయి
వేటగాళ్లు
నిర్ణయించుకున్నారు
ఎవరో కొక్కరు
కొక్కొక్కసారిగా
వేటాడాలి
సింధుగాడు
వేటకెళ్లాడు



నేల కన్ను

## రేపగలు

అడవి కురుల
దిండు మీద
రాత్రి నుదిటి బిందువు
చంద్రుడు

పగలు
నది కుల పడవ
అడవి కురులతో
ఎగిరే
సీతాకోక చిలుక

సూర్యుడు
బిందువు పైన ముచ్చ
సీతాకోకచిలుక ముద్దు

5 జనవరి 2002
హైదరాబాద్ - విశాఖ రైలు ప్రయాణం



# వంక

చంద్రుడు
కరువు
వలస కూలి

జొన్న కంకులు
రొక్కమయితే
కంది పువ్వు
వెన్నెల

కాకపోతే
గడ్డి గులాబి
నెలవంక

5 జనవరి 2002



# పెందరాళే .. ..

రాత్రి
ఆలస్యంగా వస్తున్తే
గడప మీద
కాలు పెడుతూ
అనుకుంటాను
తొందరగా రావాలి!

ఉదయం
ఆమె
ఎప్పుడొస్తారు !!
అని వెళ్లిపోతుంది
రాత్రి
అమ్మ
తలుపు తెరుస్తు
'పెందరాళె రావచ్చుగా'

నల్ల మబ్బు
గొడుగు కింద
రాత్రంతా తడుస్తున్తే
పడుకున్న
చోటు బొమ్మ పక్కన
నేను
అమ్మ దగ్గర

చోటు
అమ్మ
అని కలవరించినప్పుడల్లా



ఇద్దరం
ఉలిక్కిపడి చేస్తాం
క్చ .. ..
తొందరగా రావచ్చుగా .. ..!!

6 జనవరి 2002



నేల కన్ను

# అడవి ముక్కెర

ఆమె చేసి
ఆ వ్యరడవి పాక
ఆకాశం నుండి
రాలిన
అడవి ముక్కెర

అడవిని కాపాడే
గిరి బిడ్డలకు
ఆమె చెప్పని
బాధల నవ్వు
నేలకి
మోదుగ రేల
రంగులు నింపి
వెళ్లింది

9 జనవరి 2002 డి.భీమవరం, అడ్డతీగల మండలం, తూర్పు గోదావరి జిల్లా
(కుంజం సవ్యాకు)



# పచ్చటి నీడ

రంగులకు
రంగు వేయడానికి
నీళ్లతో అద్దాను
మునివేళ్ల మీద
పండుటాకులు
పచ్చటి నీడలయ్యాయి

13 జనవరి 2002



# గుప్పెట

ఎడబాటు
గుండె
గుప్పెటి చప్పుడు

ప్రయాణిస్తున్నప్పుడల్లా
గుప్పెటి చెవి దగ్గర
కణం చిట్లిన
మాటుపడుగుల శబ్దం

ప్రయాణం
మనిద్దరి
గుప్పెటలో ...

10 జనవరి 2002



# చిగురెండాకు

వేసవి ఎండ
బూడిదైన మట్టితో
ఎండుటాకుల నేలతో
ఇప్పపూల పుడమి

చిగురెండ
రంగాకు
లేలేత పచ్చ సూర్యుడు
ఇప్పమాను

పొద్దున్నే
పూతేరడానికి వచ్చిన
పెంటన్నకు
కాళ్ళకు బూడిదంటుకున్నది
రాలిన పూలను
సూర్యుడితో బాటే
తెన్సిన కోతి
కునుకు మిగిలింది

చెట్టు నిండా పూలు
పూల సుగంధం
జీవాల దారి
మళ్ళించింది
పశువులు పచ్చిక మేయడం లేదు
పూల దారి పట్టాయి



పూతేరుకునే వాళ్ళు
చలికాలంలో
దేహానికి
పూల పరిమళపు
నెగళ్ళు కప్పుకుంటారు

(అప్పాపూర్ 20 మార్చి 2002)



# కళ్ళ పహారా

వేకువ
తెల్లటి చంద్రుడు
సాయంత్రానికి
కుంకుమ చుక్కలా
రాలిపోతాడు

రాత్రి నింగి
నక్షత్ర పిహాచి

శిశిరం
జీవాలకు
పెరట్లలో రాలిన
నక్షత్రాల బువ్వ

శీతాకాలం
శిశిర సుగంధమైన
నేలాకాశ చెట్ల
కళ్ళ
పహారా

అడవి
ఏ పగతెరుగని
సంచారుల
పర్ణశాల



ఈ రోజు
ఇప్పు ప్పుతేరుకుని
వచ్చాను

పుడమి గడియలు
వాకిట
శిశిర
కుంకుమ వెన్నెల
మాటలు
వినడానికి

మన్ననూర్ - వటవర్లపల్లి దారిలో 29 మార్చి 2002



# హిందూ స్మశాన వాటిక

(పంజాగుట్ట)

స్మశాన వాటికాకాశం
సైన్ బోర్డు
జీవితభీమా ఫాస్ట్ ఫుడ్
ప్రకటన
బొంద మీది
మట్టి
వీధి చివర్న
నక్షత్రపు లైటు
శవం
నేను

ఆకాశం
బ్రతుకు
గుప్పెడంత
కోరిక
చచ్చిన
కలను
నెమరేసుకుంటున్న
జీవితం

22 ఏప్రిల్ 2002



# రాత్రి

గాలడవి
పూరు
అమావాస్య
చింతపూల వాకిలి
ఎలుగుబంటి
నల్లమట్టి చారల పులి
ఇంటి చుట్టూ
తచ్చాడుతాయి
కల రెప్ప వాల్చని
బోదగడ్డి
పాక

అప్పాపూర్ 10 మే 2002



# రంగు కోరికలు

రోగిష్టి చూపు
శరీరం శవ పేటిక
స్మశానం
ఇల్లు వాకిలి
ఇంటి ముంగిట్లో
ముగ్గు
బూడిద
మంచు వేళ్ళతో
వాకిళ్ళు అలరించుకునే
రంగు
కోరికలు

19 జూన్ 2002 నారాయణ గూడ



# గది - బండి చక్రం

వాన రాకకు వెళ్లిన వాళ్లు
బండి చక్రాన్ని
ఇంటికి
తలుపులా
పెట్టేశారు

ఖాళీ గది
బోసి నవ్వుల ఇల్లు
కిటికీ బయట
చిలుక కొరికిన
జామ కాయలు రాలిన చప్పుడు
గది
లోపలికి వెళితే
పండు జామ కాయలు
పరిమళం
గది
తలుపు కున్న కంటి నుండి
చూస్తూవుంటుంది
పరిమళం
నేల గంధంలా
పచ్చగా
ఇల్లంతా
పరివ్యాప్తి
చెందాలని ... ...

బురాన్ దొడ్డి - నా గది ఏప్రిల్ 2000- 12 జులై 2002



నేల కన్ను

# తుమ్మ చెట్టు కొమ్మ

ఇప్పుడు
గదిలో నుంచి
ఎండు టాకుల మీద
నడుస్తున్న
చప్పుడు వినిపిస్తుంది

అడవిలో
కనిపించని
గాలి కాళ్ల
గజ్జల
చప్పుడు

గది
తలుపు తేసుకుని
ఘడియలు
నెమరేస్తుంది

గది
బోసి నవ్వుల
అమ్మ
బువ్వ

ఖాళీగా
బావి దగ్గర
పిచ్చుక
గూళ్ళల్లుకున్న



తుమ్మచెట్టు కొమ్మ

మళ్లీ
వర్షపు చినుకులకి
గూళ్లకు
వస్తారు

చెట్టు
పదిలం
బావి లోని
మబ్బు నీడ
పదిలం
పిచ్చుకలు
అరుదవ్వొద్దు
గది
నిరీక్షిస్తోంది

గోధుమ గూడు - నా గది 2001-12 జులై 2002



# పూల శవాలు

వానకి
తడవని
శరీరాలివి
రోడ్లలో
రాలిన
నక్షత్రం

దేవుడా !
నీకు
స్మశానం
నాకు
గుడి
లేదు

ఇద్దరం
ఒకటైనప్పుడు
వీధిలో
కరచాలనం
చేసుకుందాం
కళ్లలో
నీటి పొర
పుసి కడుతోంది

14 జులై 2002



## మా

యిద్దరమ్మాయిలు
వూరెళ్లారు

ఇప్పుడిద్దరం
కలిసి
పడుకుంటాం
శ్వాస
నిశ్వాస

14 జులై 2002



# శిశిర్ నిద్ర

ఆకాశ కంబళితో
నిద్రించే పసికందు
పుడమి
నిద్ర
పసి గుండెడవి
పసితనం
నాటెరుగని అడవి

పసి నవ్వు
సదా ప్రవహించే
నీళ్ళ కాళ్ళ సవ్వడి

17 మార్చి 2001 శ్రీకాకుళం



# తాగుబోతు

కళ్ల
నిశ్శబ్దాన్ని
తాగుతున్నప్పుడల్లా
నోట మాట రాదు

చెవిటి కళ్ల
నాలుక
గుటక
చప్పుడు
నీ శబ్దం
అడవి గాలి తడిలో
స్నానం
చేసినట్లు వుంటుంది

11 జులై 2002 ఎర్రమంజిత్



## కళ్ళు

ఆకుల పడవలు
కంట్లో తడి
నీళ్ళ పూళ్ళ
నడక
ఆకాశం
కళ్ళలో
పడుకున్న
కల వాకిలి

జులై 2002



## జ్ఞాపకాల చితి

రోడుకళ్ళకున్న
మర్రి చింత
కానుగ వేప
పెకలించబడ్డాయి

వరదల్లో కొట్టుకొచ్చిన
శవాల్లా
రోడ్ల పక్కనే
పడున్నాయి

వేర్లకున్న మట్టి
ఆకలి చావుతో
పొలంలో
చచ్చిన
ఆవుపురేల్లా

వెడల్పయిన
రోడ్లు
పూర్వీకుల
జ్ఞాపకాల
చితిలాగున్నాయి

రాష్ట్రంలో రోడ్ల వెడల్పు వల్ల కూలిన చెట్ల జ్ఞాపకార్థం
27 ఆగస్ట్ 2002



నేల కన్ను

# దిగులు

గదుల ఇళ్లు
ఎవరి గూడు
వాళ్లది
పాత పంజరం

గదులు
వదిలి పోతారు
ఇల్లు
వెతుక్కుంటూ
దిగులుబట్టి
ఇళ్లు

గతంలో
ఇప్పుడు
జ్ఞాపకార్థాల
చిక్కుళ్లుగా
వుంటాయి



# గది

చితి

ఇళ్ళు

గతి

అరికాళ్ళ

మంట

19 సెప్టెంబర్ 2002



నేల కన్ను

# చేప కళ్ళు

రోజుకొక
తీరు
కళ్ళల్లో
పుష్య పొర
కోరికల
కల
రాత్రి
మెలుకువ
పగలు
నిద్ర
చేప కళ్ళ
శరీరం
నీటి గుర్రం
ఆలోచన
రేపటి వాకిలి
నా కను పాప లోని
వెలుగు చుక్క

17 సెప్టెంబర్ 2002



కవితలని అచ్చు వేసిన పత్రికలకి
పుస్తకం రూపొందించడంలో సహకరించిన
ఉదయ్‌కి
కృతజ్ఞతలు...





G. Satya Srinivas
Plot No.59 Libra Enclave
Opp.Gandhinagar Busstop
Via Kanchanbagh
Badangpet, Hyderabad
500 058

Ph:9963220467



Get Telugu Books Free from
www.vikasadhatri.org

నేల కన్ను